# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 155 శనివారం 6 - 07 - 2024 పేజిలు : 08 వెల : 5




# చర్చలకు నేడు ముహూర్తం

- ప్రజాభవన్ వేదికగా ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ
- నివేదికలు సిద్ధం చేసిన అధికారులు
- సాయంత్రం భేటీలో పాల్గొననున్న అధికారులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** జులై 5 : తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న శుభముహూర్తం వచ్చింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లు... అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు నేడు అంటే శనివారం చర్చకు కూర్చోనున్నారు. ఈ తరుణం కోసం అంత ఎదురు చూస్తుండగా ప్రజాభవన్‌లో ఏర్పాట్లు చేశారు. సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్యలు చేపట్టనున్నారు. చర్చించి పరిష్కరించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు లేఖకు సానుకూలంగా స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి లేఖ పంపారు. 'చర్చించుకుందా రండి' అంటూ ఆహ్వానం పంపారు. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. కాగా, విభజనకు సంబంధించి అపరిష్కృత అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరువురి నేతల మధ్య ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన సహా, ఇతర అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం ఇరు రాష్ట్రాల అధికారులు

2 లో



## 'ఆప్' పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా సంజయ్ సింగ్

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** : ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ను ఆప్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా ఆ పార్టీ అధిష్ఠానం శుక్రవారంనాడు నియమించింది. 'ఆప్' సుప్రీం అరవింద్ కేజ్రీవాల్ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జైలులో ఉన్నందున ఇప్పటికే పార్టీ బాధ్యతలను సంజయ్ సింగ్ చూసుకుంటున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ 2012లో ఏర్పాటు

2 లో

## చింతల గోవర్ధన్ రెడ్డికి సిఎం నివాళి



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :** కొడంగల్ నియోజకవర్గం పోతిరెడ్డిపల్లిలో కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి మృతి చెందారు. విసయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. చింత భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గోవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిచారు. తనకు అత్యంత ఆప్ఉడు చింతల మృతి తీవ్రంగా కలసివేసిందని సిఎం అన్నారు.

## పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు

- ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




**హైదరాబాద్, జులై 5 తెలంగాణ ముచ్చట్లు :** నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. - హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ

2 లో

## నగరంలో ఇక బోనాల సందడి

**ఆదివారం గోల్కొండ బోనాలతో షురూ**



**హైదరాబాద్,జులై 5 తెలంగాణ ముచ్చట్లు :** ఆషాడ మాసం వచ్చిందంటే చాలు భాగ్యనగరంలో బోనాల సందడి మొదలవుతుంది. అమ్మ బైలెల్లినాదే అంటూ అమ్మవారికి భక్తులు చీర, సారెలు, నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తుంటారు. ప్రతీ ఏడాది లాగే ఈ సారి కూడా హైదరాబాద్‌లో బోనాల జాతరకు సర్వం

2 లో

## టూరిస్ట్‌లను ఆకర్షించే విధంగా నల్లమల అభివృద్ధి

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**అచ్చంపేట,జులై5 తెలంగాణ ముచ్చట్లు :** దేశంలోని టూరిస్ట్‌లను ఆకర్షించే విధంగా నల్లమల అడవులను అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నల్లమలలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి



2 లో

## టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

- ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతల యత్నం
- అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు
- ప్రభుత్వ తీరును తప్పపట్టిన హరీష్ రావు



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :** టీజీపీఎస్సీ వద్ద శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయం ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతలు , ఇతర విద్యార్థి సంఘాల నాయకులు యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ నోటిఫికెషన్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. టీజీపీఎస్సీ శాంతియుత ముట్టడికి నిరుద్యోగ జేఏసీ పిలుపునిచ్చింది. ప్రధానంగా మూడు డిమాండ్లతో ముట్టడికి పిలుపునిచ్చింది. గ్రూప్ 2,3 పోస్టులు పెంచి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేసి, అక్టోబర్‌లో 25,000 పోస్టులతో మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ 1లో 1:100ను అమలుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ముందస్తుగా పోలీసులు భారీగా మోహరించారు. విద్యార్థులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుంటున్నారు. టీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్

2 లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## చర్చలు ఎల్లవేళలా ఆహ్వానించదగ్గవే !

రౌతు చురుకుగా ఉంటే..గుర్రం దౌడు తీస్తుంది. లేకుంటే నింపాదిగా నడుస్తుందన్నది సామెత. ఏ రాష్ట్రమై నా అభివృద్ధిలో పరుగు తీయాలంటే సమర్థుడైన నాయకుడు ఉండాలి. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తే...ప్రజల తప్పకుండా ఆదరిస్తారు. వారినే అందలం ఎక్కిస్తారు. ఈ ఒక్క సూత్రంతో పాలన సాగిస్తే అటు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు...ఇటు నాయకులు కూడా మంచి పేరు సంపాదించు కుంటారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా నేతలను దౌడుయించారు. రాష్ట్ర విభజన తరవాత ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు ఆగమయ్యాయి. గత పదేళ్లలో తెలంగాణను విధ్వంసం చేసిన ఘన చరిత్ర కెసిఆర్‌ది. ఎపిని గత ఐదేళ్లలో దివాళా తీయించిన ఘనుడు వైఎస్ జగన్. వీరిద్దరి కారణంగా ఉమ్మడి ఎపిలో లేని సమస్యలు, అప్పులు ఇరు తెలుగు రాష్ట్రాలకు అంటుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వల్ప అప్పుల్లో ఉంటే ఇప్పుడు రమారమి 20 లక్షల కోట్ల అప్పుల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. అంటే విబజన వల్ల మంచి జరిగిందా లేక చెడు జరిగిందా అన్నది ఆలోచన చేయాలి. అప్పులు చేసిన రెండు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. ఇకపోతే విభజనకు శ్రీకారం చుట్టిన నాటి యూపిఎ సర్కార్ విభజన సమస్యలపై స్పష్టత లేకుండా కాగితం చింపినట్లు చింపి పారేసింది.ఎవరి ఆస్తులు వారికి పంపి పెద్దతరహా లో పంచాయితీ చెప్పకుండా వదిలేసింది. ఈ క్రమంలో చర్చలు జరపాలని ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం, అందుకు శనివారం హైదరాబాద్వ ఏదిక కావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. దీంతో పదేళ్లుగా నానుతన్న కొన్ని సమస్యలకయినా పరిష్కారం దక్కగలదు. ఇకపోతే విభజన వల్ల అటు జగన్ కుటుంబం, ఇటు కెసిఆర్ కుటుంబ, వారిని నమ్ముకున్న కొందరి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. అప్పులు మాత్రం ప్రజల నెత్తిన పడ్డాయి. బిజెపి కూడా గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా సమస్యలను పరిష్కరించలేదు. అందుకు చొరవకూడా చూపలేదు. బిజెపి సమర్థతకు ఇది నిదర్శనంగా చూడాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఆర్మీభూములను కొంత వదులుకుంటే ..రోడ్డు వేయడానికి కుదురుతుంది. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి వాళ్లు ఇలాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థ నేతలుగా నిరూపించుకున్నారు. ఇకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన,పదేళ్ల తర్వాత కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గత ముఖ్య మంత్రులు ఏనాడూ చొరవచూపలేదు. కెసిఆర్, జగన్ మీటింగ్‌లు పెట్టుకున్నా సమస్యలపై చర్చించలేదు. పరస్పరం స్వార్థ ప్రయోజనాలు, ఆస్తులు కాపాడుకునేలా చర్చ చేశారు తప్ప , విభజన సమస్యలపై ఏనాడూ దృష్టి సారించలేదు. ఈ తరుణంలో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగ ఆసిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు తమ స్థాయిలో సమావేశం కావాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. చర్చలు మొదలయితే..ఎక్కడో ఒక దగ్గర దానికి పరిష్కారం దక్క గలదు. ఒక్కసారి సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలనో,అవుతాయనో అశించడం కూడా సరికాదు. ఇలాంటి సమావేశాల ద్వారా మున్ముందు కొన్ని సమస్యలయినా పరిష్కారం కాగలవు. ఉదాహరణ కు భద్రాచలంను అనుకుని ఉన్న ఐదు గ్రామాల సమస్య కొలిక్కి రావచ్చు. చర్చల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంసిద్ధత సిద్దంగా ఉండడంతో ఇరువురిలోనూ సమస్యల పరిష్కారానికి నిజాయితీ కనిపిస్తోంది. చంద్రబాబు సిఎం అయినప్పుడు కెసిఆర్ తెలంగాణలో సిఎంగా ఉ ఒడడంతో ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు కాదుకదా.. చంద్రబాబుపై కెసిఆర్‌కు ఓ రకమైన శతృత్వం ఉండేది. తాజాగా ఇరు ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత వైషమ్యాలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే కాకుండా సోదరులైన ప్రజల మధ్య కూడా స్నేహ సంబంధాలు కొనసాగాలన్న ఆకాంక్ష కూడా ఉంది. కాబట్టి పట్టువిడుపులతో ఇద్దరూ ప్రయత్నిస్తే ఈ ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలు పరిష్కారం కాకున్నా, మున్ముందు దారి ఏర్పడగలదు.ఎంతటి జటిల సమస్యలనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. ఉమ్మడి సంస్థల విభజన, ఆస్తుల పంపకాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వాల స్థాయిలో ఉన్నవి మాత్రమే. వీటిని చర్చించి, పట్టువిడుపులతో సాగితే సమస్యలకు పరిష్కారం లభించగలదు. అలాగే అంతర్ రాష్ట్ర జల వివాదాలు కూడా చర్చించుకుంటే ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయి. గతంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఇరువురూ పలుమార్లు సమావేశ మైనా జల జగడాల గురించి గాని, ఇతర అపరిష్కృత సమస్యలు గాని చర్చ చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడం ద్వారా కృష్ణా, గోదావరి జలాల పంపిణీని ఓ స్థాయికి తీసుకుని రాగలరు. గత పదేళ్లుగా కేసీఆర్ అమలు జరిపిన భావోద్వేగ విధానాల ఫలితంగా జరిగిన నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకోవాలి.

## జూనియర్ కళాశాలలో యన్. సి. సి కి పూర్వ వైభవం రావాలి

- యువతను సన్మానం మార్గంలో క్రమశిక్షణ, సేవా భావంతో నడిపించాలి
- వనపర్తి పట్టణంలో ఎన్ సి సి కి ఇంచార్జిలు లేకపోవడం హాస్యాస్పదం
- కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: నేడు వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో యన్. సి. సి. పూర్వ వైభవం రావాలని కోరారు. యువత ను సన్మార్గ%శీ% లో నడిపించి క్రమశిక్షణ, సమానత్వం మరియు సేవాభావం తో పాటు దేశభక్తి ని విద్యార్థిదశ నుంచి నేర్పించే యన్. సి. సి. ని అధికారులు పట్టించుకోక పోవడం బాధకరం తెలిపారు.వనపర్తి జిల్లా ప్రాధాన పట్టణంలో యన్. సి. సి కి ఇంచార్జ్ లు లేకపోవడం అనడం హాస్యపదం.ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సీనియర్ ఫాకల్టీ ఉన్నారు వ్యతిగత కారణా ల రిత్యా ఇంచార్జ్ లను నియమించక పోవడం తో గత సంవత్సరం యన్. సి. సి సెలక్షన్స్ జరగలేదు.దీని ద్వారా చాలా వరకు విద్యార్థులు యన్. సి. సి. కి ( బి సర్టిఫికెట్ )అర్హత పరీక్ష కు దూరంమయ్యారని తెలుస్తుంది. ఈ( బి సర్టిఫికెట్) వల్ల ప్రభుత్వ ఉద్యోగా లో మరియు ఉన్నత విద్యలో రిజర్వేషన్ కోట వస్తుంది. గత సంవత్సరం విద్యార్థులు బి సర్టిఫికెట్ నష్ట పోయారని చెప్పవచ్చు. విద్యార్థులు గత సంవత్సరం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లిన ధర్నా చేసిన అధికారులలో చలనం లేదని తెలుపుతున్నారు. విద్యార్థుల భవిష్యత్ పట్ల నిర్లక్ష్యం వహి%శీ%చకుండా పాలకులు దృష్టి సాగించాలని కోరారు.

## పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వఫార్మాకాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు.అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే దృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిందన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలనుకాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సామాజిక బాధ్యతలో భాగంగా తోడ్పాటు అందించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.

## చర్చలకు నేడు ముహూర్తం

చర్చల ప్రాతిపదికకు సంబంధించిన నివేదికలను సిద్దం చేశారు. ప్రధానంగా విద్యుత్ సంస్థలకు సంబంధించి బకాయిలపైనే సమస్య అపరిష్కృతంగా ఉంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండగా.. తెలంగాణనే తమకు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ వాదిస్తోంది. కాగా, ఇరు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన క్రమంలో విభజన అంశాలు సహా ఇతర అపరిష్కృత సమస్యలపైనా చర్చకు ముందడుగు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో ఈ ఏడాది మార్చిలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి సంబంధించిన సమస్య సైతం పరిష్కార మయ్యాయి. విభజన వివాదాలపై ఇప్పటివరకూ ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. అయితే, షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇక మిగిలిన 23 సంస్థల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. అటు, 10వ షెడ్యూల్‌లోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్శిటీ, అంబేద్కర్ యూనివర్శిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. ఈ అన్ని అంశాలపై శనివారం ముఖ్యమంత్రుల భేటీలో ఓ పరిష్కారం దొరకవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే, కృష్ణా జలాల పంపిణీ, కోర్టుల్లో ఉన్న పిటిషన్లు వెనక్కు తీసుకోవడం సహా.. భద్రాచలం మండలంలోని 5 గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన, ఉమ్మడి సంస్థల ఆస్తులు, అప్పుల పంపిణీలో నెలకొన్న ప్రతిష్టంభన ఇలాంటి అనేక విషయాలు ఓ కొలిక్కి వస్తాయని ఇరు రాష్ట్రాల నేతలు, అధికారులు భావిస్తున్నారు. అటు, చంద్రబాబుకు ఘన స్వాగతం పలికేందుకు టీటీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు

### ఘనంగా స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు

హైదరాబాద్,జూలై5 : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చంద్రబాబు తొలిసారి నగరానికి వచ్చిన నేపథ్యంలో పార్టీ నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో చంద్రబాబుకు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వద్ద భారీ గజమాలతో సీఎం చంద్రబాబును టీటీడీపీ నేతలు సత్కరించారు. అభిమానులు, క్యాడర్‌కు సీఎం చంద్రబాబుఅభివాదంచేశారు.బేగంపేట్‌ఎయిర్‌పోర్ట్ నుంచి జూబ్లీహిల్స్ నివాసం వరకు భారీర్యాలీతీశారు.పసుపు తోరణాలు, స్వాగత ఫ్లెక్సీలతో చంద్రబాబుకు తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికారు. వర్షంలోనే చంద్రబాబు ర్యాలీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఇదిలావుంటే శనివారం జరుగనున్న ఇరు రాష్ట్రాల సిఎంల భేటీలో చంద్రబాబు పాల్గొంటారు.

## టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

స్టేషన్‌కు తరలించారు. కాగా నిరుద్యోగులు, విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, డిమాండ్ల సాధనే లక్ష్యంగా టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సోకాల్డ్ ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. తమ గోసను రిప్రజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ... నిరుద్యోగుల గొంతులను, హక్కులను అణగదొక్కే కుట్రలకు రేవంత్ సర్కారు పాల్పడుతోందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని 'అప్రజాస్వామ్యపాలన' అని ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని హరీష్ రావు విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే విద్యార్థులకు నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు.. డిమాండ్లు సాధించే దాకా.. వదిలిపెట్టమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల తరుపున గొంతెత్తుతామని, నిర్విరామ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలని, నిర్బంధించిన వారిని, అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు అన్నారు.

## టూరిస్ట్‌లను ఆకర్షించే విధంగా నల్లమల అభివృద్ధి

కృష్ణారావు ఇవాళ అచ్చంపేట నుంచి బయలుదేరారు. ముందుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉమామహేశ్వరం ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మొదటి విడతగా రూ, 50 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరం వచ్చే విధంగా ప్రధాన రహదారిపై బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు రోజులపాటు నల్లమలలో పర్యటించి పురాతన ఆలయాలతో పాటు టూరిజం పరంగా అభివృద్ధి చేసే ప్రాంతాలను పరిశీలిస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడంతో పాటు ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం రంగాపూర్ నిరంజన్ షావలి దర్గాను మంత్రులు, ఎమ్మెల్యేలు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## నగరంలో ఇక బోనాల సందడి

సిద్ధమైంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల జాతర షురూ అవుతుంది. ఈనెల 7వ తేదీ ఆదివారం నుంచి గోల్కొండ ఖిల్లా నుంచి జాతర ప్రారంభంకానుంది. ఇప్పటికే బోనాల పండుగ కోసం పెద్ద ఎత్తున సర్కార్ ఏర్పాట్లు చేసింది. గోల్కొండ నుండే రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ మొదలవుతుంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు ఒక్కరోజే సమయం ఉండడంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు? పూర్తి అయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల సమీక్షతో భారీ ఏర్పాట్లు జరిగాయి. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ మహాకాళి బోనాలను నిర్వహించడం జరుగుతుంది. ఆషాఢ మాసం చివరి రోజున తిరిగి గోల్కొండ కోటలో చివరి బోనంతో పూజలు చేసి ఉత్సవాలను ముగింపు పలుకుతారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తుడి శ్రీనివాసరెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో నిరుపేద కుటుంబంనికి చెందిన ముమ్మాల కిష్టమ్మ మృతి చెందడం జరిగింది. ఇట్టి సమాచారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సోదరుడు పెద్దమందడి కాంగ్రెస్ సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి కి సమాచారం తెలుపగా ,వెంటనే స్పందించి వారి కుటుంబ ప్రాడగా సంతాపం తెలుపుతూ 5000/- రూపాయలు దాన సంస్కాలకు నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది .కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామచంద్ర గౌడ్, మాజీ ఉపసర్పంచి శివరాజ్ ,యూత్ అధ్యక్షుడు రాములు యాదవ్, కోశాధికారి వెంకటేష్, శివరాం, మొగులయ్య, రాము, బాలకృష్ణ గౌడ్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీ నిర్వహించిన సీఐ




స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు : పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముందు వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై కేసులు నమోదు చేశారు. అనంతరం సి ఐ రాజు మాట్లాడుతూ రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా దృవికరనపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. తనిఖీల్లో ఎస్సై వినయ్ కుమార్, గన్మెన్ కుమార్, లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేట్ టాపర్ గా సర్వజ్ఞ విద్యార్థి




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇండియన్ టాలెంటెడ్ ఒలంపియాడ్ లో రాష్ట్రస్థాయి పోటీలో నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న అక్షయ రుత్విక్ రాష్ట్రస్థాయి పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.కె. నాగేంద్ర కుమార్ తన విద్యార్థి అక్షయ రుత్విక్ రాష్ట్ర స్థాయిలో వేలాది పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించడం పట్ల సంతోషంగా ఉ ందని అన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిభను విద్యార్థి దశలోనే గుర్తించి వారి భవిష్యత్తు కోసం వారిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల ఆశించిన లక్ష్యాన్ని సాధించడంలో సర్వజ్ఞ పాఠశాల ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాదులో జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ అవార్డు ప్రధాన వేడుకలో పాల్గొన్న సర్వజ్ఞ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి గణితశాస్త్ర విభాగంలో జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని మరియు స్కాలర్షిప్ అందుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. అరుణ దీప్తి, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# పర్మినెంట్ వార్డెన్ లను నియమించాలి

**- ఆర్డీవో కి మెమోరాండం అందజేసిన బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి**

**- ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలలో ఇన్చార్జి వార్డెన్ తొలగించాలి**

**- బాలుర బాలిక హాస్టల్లో అన్ని వసతులు కల్పించాలి**

**- హాస్టల్లో వాటర్ హీటర్లు పాడైన పట్టించుకోని అధికారులు**

**- చల్లటి నీళ్లతో స్నానాలు చేయలేక ఇబ్బందులు పడుతున్న బాలురు బాలికలు**

**- అశుభ్రంగా ఉన్న టాయిలెట్లు ఒక్కోచోట టాయిలెట్ల డోర్లే లేవు**

**- రాత్రి అయితే చాలు విపరీతమైన దోమల విహారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**



స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు: స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బాల బాలికల వసతి గృహాలలో పర్మినెంట్ వార్డెన్ లను నియమించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో కి ఆర్డీఓ కార్యాలయంలో మెమో రాండం అందజేసినట్లు బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలలో పర్మినెంట్ వార్డెన్ లేక ఇంచార్జి వార్డెన్ లతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన బాధ్యత వార్డెన్ లకు ఉంటుందని వారు గుర్తు చేశారు. ఇంచార్జి వార్డెన్ లు వసతి గృహాలకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో విద్యార్థులకు అర్థం కావడం లేదన్నారు. విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలు ఎవరికి చెప్పుకోలేక నానా అవస్థలు పడుతున్నారని , అదే విధంగా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక వార్డెన్ లదే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డివిజన్ వ్యాప్తంగా వసతి గృహాలోని విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన వార్డెన్ లు అదనపు బాధ్యతలు మూలంగా ఇంచార్జి వసతి గృహాలను వదిలేశారని, వారి పర్మినెంట్ వసతి గృహాలకే ఎక్కువ సమయం కేటాయించడం వలన ఇంచార్జి వసతి గృహాలకు వెళ్లే పరిస్థితి లేదని దీని మూలంగా విద్యార్థులకు సక్రమంగా మెనూ అందకపోవడం లేదని , విద్యార్థుల ఆలనాపాలనా చూసే పరిస్థితి లేదని, విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించక పోవడంతో వసతి గృహంలోని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోతు రోహిత్ పాల్గొన్నారు.

# 9 నెలలుగా పెండింగ్లో ఉన్న హాస్టళ్ల మెస్ చార్జీలు విడుదల చేయండి



ప్రకాశం, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా ఒంగోలు 9 నెలలుగా హాస్టళ్లకు ఇచ్చే మెస్ ఛార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. దీంతో హాస్టళ్ళు అప్పుల సంక్షోభంలో కూరుకుపోయాయి. తక్షణమే విడుదల చేసి ఉపశమనం కల్పించాలని కోరడం జరిగింది. కాస్మోటిక్ చార్జీలు కూడా 3నెలల నుండి పెండింగ్లో ఉన్నాయి. హాస్టల్లకి టూటర్లు లేని కారణంగా 10వ తరగతి విద్యార్థులు సైతం రాత్రి వేళల్లో హాస్టల్ బయటికి ట్యూషన్ కు వెళ్లాల్సి వస్తుంది,హాస్టల్లో శాశ్వత ట్యూటర్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. గతంలో నిర్ణయించిన మెనూకు రేట్లను సక్రమంగా నిర్ణయించని కారణంగా మెనూ అమలులో సమస్యలు వస్తున్నాయని, మెనూ అమలకు నిర్ణయించిన మెనూ చార్జీలకు వ్యత్యాసం ఉందని తెలపడం జరిగింది. హాస్టళ్లకు సరిపడా వర్కర్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి హాస్టల్ కు ముగ్గురు వర్కర్లను నియమించండి అని కోరడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ... సమస్యలను పరిశీలించి పరిష్కారం చేస్తాను, రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యలను నా దృష్టికి తీసుకురండి తప్పకుండా ప్రయత్నం చేస్తాను అని హామీ ఇచ్చారు.

# బ్రిటన్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీకి ఘోర పరాజయం

## పోటీచేసి ఓడిపోయిన ఇద్దరు ప్రవాస తెలుగు అభ్యర్థులు

లండన్,జూలై5 : బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని రిషి సునాక్ ఓటమి పాలయ్యారు. గత 14 ఏళ్లుగా ఎదురులేని కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 4న ఎన్నికలు ముగియగా శుక్రవారం ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించింది. ఆ పార్టీ తరఫున కీర్ స్టార్మర్ ప్రధాని అభ్యర్థిగా ఉన్నారు. ఈ పార్టీ మెజార్టీ మార్క్ దాటి 360కి పైగా స్థానాలను కైవసం చేసుకోగా.. ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లకు పైగా విజయం సాధించింది. అధికారం చేజిక్కించుకోవాలంటే 326 స్థానాల్లో గెలుపొందాలి. ఈ రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్డీఎల్పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫీన్, ప్లయిడ్ క్రమి, వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు. కాగా, ఈ ఎన్నికల్లో భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఇద్దరు తెలుగు వ్యక్తులు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అంతర్జాతీయ వక్త, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆయన నార్త్ బెడ్ఫోర్డ్÷ర్ స్థానం నుంచి పోటీ చేయగా.. ఊహించని ఫలితం ఎదురైంది.



# వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా రామకృష్ణారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణారెడ్డి వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు ..చైర్మన్ గా వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన బి శ్రీనివాస్ గౌడ్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఎస్సై కుటుంబానికి భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల మరణించిన మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై జి. వెంకన్న కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయల) భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# నేడు జిల్లాకు ఎంపీ రఘురాం రెడ్డి

## ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మానికి



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం జిల్లాకు రానున్నారు. ఢిల్లీలోని 18వ లోక్ సభలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశాక.. జూన్ 24 నుంచి కొనసాగిన తొలి విడత పార్లమెంట్ సమావేశాల్లో పూర్తిస్థాయిలో పాల్గొని ఇక్కడికి వస్తున్నారు. తన పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 11గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళతారు. తన భారీ విజయానికి సహకరించిన పార్టీ పెద్దలు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలపనున్నారు. అనంతరం ఉదయం 11:30గంటల నుంచి ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని బ్లూ సీ విల్లా నివాసంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఎంపీ రఘురా%శీ%రెడ్డిని కలవొచ్చు. పార్టీ శ్రేణులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఎంపీ ఓ ప్రకటనలో తెలిపారు.






# స్మార్ట్ కిడ్జ్ లో ఉత్సాహంగా వన మహోత్సవం

## - మొక్కలు నాటిన చిట్టి చేతులు
## - ఆకట్టుకున్న చిన్నారుల వన మహోత్సవ ర్యాలీ

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల చిన్నారులు వనమహోత్సవం నిర్వహించారు. తమ చిట్టి చేతులతో రహదారుల ఇరువైపులా మొక్కలు నాటారు. పలు రకాల పూల మొక్కలు, పండ్ల నిచ్చే మొక్కలు, నీడ నిచ్చే మొక్కలను తమ చిట్టి చేతులతో ఉత్సాహంగా నాటారు. గుంతలు తీసి ఆ గుంతలో మొక్క నాటి నీరు పోసి ఆనందోత్సవాలతో ఈ వేడుకలో పాల్గొన్నారు. మొక్కలు నాటిన చిన్నారులే ప్రతిరోజు ఆయా మొక్కలను సంరక్షించే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. తొలుత పాఠశాల చిన్నారులు మొక్కలతో నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శన నిర్వహించారు. మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం. మొక్కలు నాటి ప్రాణవాయువును పిలుద్దాం. ఇంటింటా మొక్కలు నాటుదాం ఊరంతా పచ్చదనం నింపుదాం. గ్లోబల్ వార్మింగ్ ఇస్ గ్లోబల్ వార్నింగ్ అనే నినాదాలు ఉన్న ఫ్లకార్డ్లతో చిన్నారులు నిర్వహించిన ర్యాలీ అందరినీ ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భూమి వేడెక్కడం పెను ప్రమాదంగా మారుతుందని, ఈ విపత్తు నుంచి రక్షించుకోవడానికి మొక్కలు నాటి చెట్లు పెంచడమే అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. మనల్ని రక్షించే ఓజోన్ పొర పదిలంగా ఉండాలంటే అందరూ వన మహోత్సవాలు నిర్వహించాలని కోరారు. వన మహోత్సవ వేడుకల్లో విద్యార్థులంతా భాగస్వాములై నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేంతవరకు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# మలేషియా ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్

## 40 మంది ప్రయాణికులకు తీవ్ర అస్వస్థత

కౌలాలంపూర్,జూలై5 : ప్రపంచంలో నిత్యం బిజీగా ఉండే ఎయిర్‌పోర్టుల్లో మలేషియాలోని కౌలాలంపూర్ ఒకటి. అయితే ఆ విమానాశ్రయంలో గ్యాస్ లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు దాదాపు 40 మంది వరకు ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అసలేం జరిగింది? ప్రతీ నిమిషం అలర్ట్‌గా ఈ ఎయిర్‌పోర్టులో గ్యాస్ ఎలా లీకైంది? అధికారుల లోపమా? లేక మరేదైనా జరిగిందా? ఇవే ప్రశ్నలు ఎయిర్‌పోర్టు అథారిటీని వెంటాడుతున్నాయి. ఎయిర్‌పోర్టులోని సదరన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఫెసిలిటీ ఉంది. ఉదయం పదకొండున్నర గంటల సమయంలో అక్కడ గ్యాస్ లీకైంది. ఈ ఘటన దాదాపు 39 మంది వరకు ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని చికిత్స కోసం మరో ప్రాంతానికి తరలించారు. వారంతా ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. గ్యాస్ లీక్ గురించి సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్నిమాపక సిబ్బంది వెంటనే దాన్ని కంట్రోల్ చేసిందని అధికారులు చెబుతున్నమాట. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదన్నారు. అయితే విడుదలైన గ్యాస్.. మిథైల్ మెర్కాప్టాన్‌గా గుర్తించారు. ఈ ఘటన కారణంగా విమాన రాకపోకల విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# వికలాంగులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్తాం

## - ప్రతినెల 5వ తేదీ వరకు పింఛన్లు చెల్లించాలి
## - వికలాంగుల హక్కుల పోరాట సమితి కన్వీనర్ ప్రభాకర్ శెట్టి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కుమ్ము చెన్న కేశవులు




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: ఎమ్మార్పీ ఎస్, ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వికలాంగులకు మరియు పెంచిన పింఛన్లను వెంటనే అమలు చేయాలని వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి కన్వీనర్ ప్రభాకర్ పోశెట్టి మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కుమ్మ చెన్నకేశవులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పెంచిన పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నెల నుండి పింఛన్లను పెంచుతామని హామీ ఇచ్చిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అయిందని ఏడు నెలల పింఛన్ బకాయిలు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. పెంచిన పింఛన్లను వెంటనే అమలు చేయకపోతే జులై 6 నుండి 16 వరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ ముందు నిరవధిక దీక్షలు, మండలాలో ధర్నాలు దీక్షలు చేపడుతామని, అవసరమైతే రహదారుల దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. దీనికోసం అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి వనపర్తి లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం చేయూత పింఛన్లను పెంచాలని కోరుతూ వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్,బీజేపీ,సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలోని వికలాంగుల అనుబంధ సంఘాలను కలుపుకొని వెళతాం... రేవంత్ సర్కార్ తో తాడోపేడో తెలుసుకునేందుకు సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గట్టు స్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కో కన్వీనర్ కృష్ణయ్య , గంధం గట్టయ్య, వి హెచ్ పి ఎస్ నాయకులు గంధం లక్ష్మయ్య వి హెచ్ పి ఎస్ నాయకులు నారాయణరావుజి కృపానందం గోపీనాథ్‌జి కుష కుమార్ పోతుపల్లి రాజు ఎన్ పి ఆర్ డి ఇండియా వికలాంగుల సంఘం జనార్ధన్ విజయ్ పోతుపల్లి రాజు కృష్ణవేణి , వి హెచ్ పి ఎస్ నాయకురాలు, శ్రీనివాసులు, వి హెచ్ పి ఎస్ నాయకులు చెన్నయ్య, వి హెచ్ పి ఎస్ నాయకులు, రవి వర్మ, సోషల్ మీడియా వనపర్తి జిల్లా కన్వీనర్ కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వికలాంగుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా బాధితునీ అండగా ఉంటాం

## -అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, వెంకట నరసయ్య, సింహాద్రి






ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ దొంగ పత్రాలు సృష్టించి కారేపల్లి మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోని రైతు పచ్చిపాల భద్రయ్య కు చెందిన ఎకరం న్నర భూమిని అక్రమంగా భూ కబ్జాచేసి ట్రాక్టర్ తో దున్నుతుంటే, సదరు రైతు అడ్డుకున్నప్పటికీ ట్రాక్టర్ తో తొక్కిస్తానని బెదిరిస్తే, నిస్సహాయ స్థితిలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన బాధితుడు పచ్చిపాల భద్రయ్యను ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎస్టి గిరిజన సోదరులు, మరియు గిరిజనేతరులు అన్నదమ్ముల లాగా కలిసి ఉంటున్నారని, అలాంటి వారి మధ్య ఈ ప్రాంతానికి చెందని వ్యక్తి గుగులోతు శంకర్ నాయక్ తన బంధువుల ప్రమేయంతో మాజీ ఆర్ టి ఐ కమిషనర్ అనే హోదాతో, పచ్చిపాల భద్రయ్య కు చెందిన భూమిని తన భూమిగా నకిలీ పత్రాలు సృష్టించినప్పటికీ, రైతు న్యాయస్థానం నుండి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చినప్పటికీ, తను ఎవరు ఏమి చేయలేరని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు తమకు అండగా ఉన్నారని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతు యొక్క భూమిని తిరిగి తనకు క్షమాపణ చెప్పి అప్పగించాలని, లేనిపక్షంలో అఖిల భారత యాదవ మహాసభ దీనిపై భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం చర్యలు తీసుకునేటట్లుగా చేస్తామని హెచ్చరించారు. భూవివాదాలు ఏమైనా ఉంటే పెద్దల సమక్షంలో గాని, న్యాయస్థానంలో గాని తేల్చుకోవాలని అంతేతప్ప బెదిరింపు ద్వారానే మంచిది కాదని, రైతు కూడా ఆత్మహత్యాయత్నం చేసుకోవడం వలన కుటుంబం బజారున పడే అవకాశం ఉందని, సమస్యను పరిష్కరించడం కొరకు పోరాటం చేయాలి గాని ఇలాంటి దురాగతాలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పులిగండ్ల మాధవరావు ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్, రెడ్డి బోయిన తిరుపతిరావు, మద్దె బోయిన మహేష్, బానోతు బన్సీ మేకల మహేష్ బాబు, పచ్చిపాల అశోక్,బాధితుని బంధువులు తదితరులు పాల్గొన్నారు.







# ఓటమి విజయానికి నాంది కావాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహ పడొద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకుల మధ్య కూర్చొని, సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో మమేకమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. గ్రంథాలయ అవరణను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలుపగా, పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాన్ని నిర్వహణ బాధ్యతలు, యువతీ, యువకులు ఒక జట్టుగా ఏర్పడి చేపట్టాలని, గ్రంథాలయ తాళంచెవులు తీసుకొని, తెరవడం, మూయడం బాధ్యత మీలో ఒకరికి వంతుల వారిగా అప్పగించాలని ఆయన అన్నారు. కావాల్సిన స్టడీ మెటీరియల్ వివరాలు సమర్పిస్తే, అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా లైబ్రేరియన్ నాగన్న, తదితరులు ఉన్నారు

# 7న డిఎస్ సంస్మరణ సభ

## సిఎం రేవంత్‌కు అర్వింద్ ఆహ్వానం

హైదరాబాద్,జూలై5 : ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ సంస్మరణ సభను ఈ నెల 7న నిర్వహించనున్నారు. ఇందుకు కుటుంబ సభ్యులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ ఎంపీ అరవింద్ కలిసారు. ఈ నెల 7న దివంగత నేత డి.శ్రీనివాస్ శ్రద్ధాంజలి సభకు సీఎంను అరవింద్ ఆహ్వానించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





## దివ్యాంగులకు ప్రభుత్వం నుండి చేయూతను అందిస్తాము

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : దివ్యా%శీ%గులకు ప్రభుత్వం నుండి చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో దివ్యా%శీ%గులు, జిల్లా కలెక్టర్ ను కలిసి ఉపాధికి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పరంగా దివ్యా%శీ%గులకు ప్రత్యేక అవకాశాలు కల్పించబడినట్లు తెలిపారు. వివిధ శాఖలలో అవకాశాలను బట్టి దివ్యా%శీ%గులకు ఉపాధికల్పన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు

## నిరుద్యోగుల అరెస్ట్ అన్యాయం

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,జూలై5 తెలంగాణ ముచ్చట్లు : తమ సమస్యల పరిష్కారం కోసం టీజీపీఎస్సీ వద్ద నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం అమానుషమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమ్జ్జ్గ÷న్సీ నడుస్తున్నదని విమర్శించారు. ప్రగతి భవన్ కంచెలు బద్దలుకొట్టామని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు హైదరాబాద్ నగరమంతా కంచెలు పాతుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగులు శాంతియుతంగా నిరసన తెలుపుతాం అని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం అభద్రతా భావానికి లోనవుతున్నదని చెప్పారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి వాడుకున్నారని విమర్శించారు. అధికారం చేతికి చిక్కాక ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించిన పోస్టులకు అదనంగా ఒక్క పోస్టూ పెంచలేదన్నారు. గతంలో ఇదే నోటిఫికేషన్‌ను కుట్రపూరితంగా అడ్డుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## శిల్పారామంలో మ్యాజిక్ షో



పులివెందుల,తెలంగాణ ముచ్చట్లు :సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నంది అవార్డు, జాదు కళా రత్నా మరియు ఇంద్రజాల తేజం అవార్డు గ్రహీత రాయలసీమ ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు శ్రీ హరే రామ్ జాదుగర్ చే జూలై 7వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు ఇంద్రజాల ప్రదర్శన (మ్యాజిక్ షో) నిర్వహించబడునని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పులివెందుల పట్టణ మరియు సమీప గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమునుజయప్రదంచేయవలసినదిగా ఆయన కోరారు.

## నారు దశ నుండి పంట అమ్మకం దశ వరకు రైతులకు అండగా ఉంటాం

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో వరి నాట్లున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది, పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం మిల్లులకు తరలింపు, రైతులకు జరిగే చెల్లింపు, తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని అన్నారు. నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా జల్లెడ పట్టి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో కలిసి పొలంలో వెదజల్లే పద్దతిలో వరి నాటు పద్ధతిని గమనించి, పొలంలో దిగి స్వయంగా చేపట్టారు. వ్యవసాయ క్షేత్రం ప్రక్కనే రైతులతో నేలపై కూర్చుని వ్యవసాయ పద్ధతులు, పెట్టుబడి ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక పద్ధతులు అవలంభించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ధరణి దరఖాస్తులపై సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి సమాధానాలు ఇచ్చారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## అక్రమ కేసులు ఎత్తేయాలి

### - జర్నలిస్టులపై దాడులు చేసిన కేసుల్లో దోషులను శిక్షించాలి



ప్రకాశం, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా ఒంగోలు రాష్ట్రంలో గత ఐదేళ్లుగా జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావును కోరింది. అలాగే జర్నలిస్టుల పైన, పత్రికా కార్యాలయాలపైన జరిగిన దాడుల కేసుల్లో నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం డీజీపీని తన ఛాంబర్ లో కలిసింది. ఈ సందర్భంగా డీజీపీని శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులు వ్యవహారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయం పైన, అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పైన, తిరుపతిలో జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్ల పైన దాడితో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టుల పైన దాడులు చేసిన వాటికి సంబంధించిన కేసుల్లో ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం చాలా బాధాకరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసుల్లో దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టుల పైన రాష్ట్రవ్యాప్తంగా అనేక అక్రమ కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. విజయనగరంలో నలుగురు జర్నలిస్టులపై సమాచార శాఖ అధికారుల తప్పుడు ఫిర్యాదు మేరకు సిఐడి అక్రమంగా కేసు నమోదు చేసిందని, ఈ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. సత్య సాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం, కృష్ణ, పల్నాడు, మన్యం తదితర జిల్లాల్లో జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కేసులు అన్నిటిని అవసరమైతే పునర్విచారణ జరిపించి ఎత్తివేయాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్న డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా అనేక వర్గాల పైన కూడా తప్పుడు కేసులు నమోదైన విషయాలు తన దృష్టికి తీసుకువస్తున్నారని, జర్నలిస్టులపై నమోదైన కేసులను ప్రత్యేక చొరవ తీసుకొని తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ఐజేయూ జాతీయ సభ్యులు షేక్ బాబు, విజయవాడ యూనిట్ నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యుడిపై తోటి డాక్టర్ల దాడి

### డీఎంఈ కార్యాలయం ఎదుట బాధిత డాక్టర్ శేఖర్ ఆందోళన

హైదరాబాద్,జూలై5తెలంగాణ ముచ్చట్లు : కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద ప్రభుత్వ వైద్యుడిపై తోటి డాక్టర్లు దాడికి దిగారు. దీంతో డీఎంఈ కార్యాలయం ఎదుటే బాధిత డాక్టర్ శేఖర్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సాధారణ బదిలీలను అడ్డుకునేందుకు పలువురు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ముసుగులో ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్ సిటీలోనే తిష్ట వేశారని.. వాటిని ప్రశ్నించినందుకే తనపై దాడి చేశారని తెలిపారు. సాధారణ బదిలీలపై ప్రభుత్వం ఇచ్చిన జీవో మేరకు అమలు చేయాలని డీఎంఈకు వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చానని బాధిత డాక్టర్ శేఖర్ తెలిపారు. ఈ జీవో అమలు చేస్తే 40 శాతం మేర హైదరాబాద్ సిటీలో పని చేస్తున్న వైద్యులు జిల్లాలకు, జిల్లాలలో పని చేస్తున్న వైద్యులు హైదరాబాద్‌కు రావాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఈ బదిలీలను అడ్డుకునేందుకు డాక్టర్ పల్లం ప్రవీణ్ కుమార్, బొంగు రమేశ్, రాథోడ్ , వినోద్ కుమార్ లు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. డీఎంఈకి వినతి పత్రం ఇవ్వకుండా తనను అడ్డుకుని దాడి చేశారని డాక్టర్ శేఖర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ముసుగులో వీరు ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్ సిటీలోనే తిష్ట వేశారని ఆరోపించారు. వాటిపై ప్రశ్నించినందుకు తనపై దాడి చేశారన్నారు. దాడికి పాల్పడిన నలుగురు వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దాడి చేసిన నలుగురు వైద్యులపై సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.




## ముఖ్యమంత్రుల భేటీలో రాయలసీమ ప్రాజెక్టులపై చర్చించాలి

### - ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిల కలయిక గుండ్రేవుల,సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి నాంది పలకాలి

### - రాయలసీమ రవికుమార్ రాష్ట్ర అధ్యక్షులు,ఆర్వీపీఎస్

కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల మధ్య రేపు జరగబోయే భేటీతో ఇరు రాష్ట్రాల నీటి సమస్యలు పరిష్కరమై రాయలసీమ ప్రజల ఆకాంక్షలైన గుండ్రేవుల ప్రాజెక్టు,సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలకు అంకురార్పణ జరగాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న కోరారు. నగరంలోని స్థానిక ఆర్వీపీఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రవహించే కృష్ణ, తుంగభద్ర నదులపై రాయలసీమ-తెలంగాణ మధ్య నిర్మించాల్సిన గుండ్రేవుల ప్రాజెక్టు, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలకు పరిష్కారం చూపాలని, రెండు రాష్ట్రాలు ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారించుకుని ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర,కర్ణాటక జల దోపిడీని ఐక్యతతో అరికట్టాలని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ రాయలసీమ,తెలంగాణ ప్రజల ఆకాంక్షలు గుండ్రేవుల,సిద్దేశ్వరం అలుగు, తెలంగాణ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయి నిర్మాణాలు జరిగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలోనుండి కూడా చెబుతున్నట్టుగానే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రుల భేటీ వేదకవుతుందని రాయలసీమ ప్రజానికం ఆశాభావంతో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులు పీ.అశోక్ పాల్గొన్నారు.

# వ్యవసాయమంత్రి ని కలసిన ముత్తుముల ఏలూరి



**ప్రకాశం, తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా గిద్దలూరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి మరియు పర్చూరు శాసనసభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు .

# డయేరియా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం




**డోన్, తెలంగాణ ముచ్చట్లు :** నంద్యాల జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు జులై ఒకటి నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డపేరియా ప్రోగ్రాం ని చేపట్టామన్న నంద్యాల జిల్లా డిఎంహెచ్వో వెంకటరమణ డోన్ పురపాలక సంఘం కమిషనర్ ఎస్ జైరాములు మలేరియా డయేరియా డెంగ్యూ వంటి ప్రమాదకరమైన జబ్బులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విద్యార్థులతో కలిసి ర్యాలీగా తిరుగుతూ ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామన్న డిఎంహెచ్ఓ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తినే ఆహారం వేడిగా ఉండాలి, చేతులను శుభ్రం చేసుకోవాలి మరియు నీటిని కాచుకొని తాగాలన్న డిఎంహెచ్ఓ. వీటి సరఫరా కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నామని ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందిస్తున్నామన్న మునిసిపల్ కమిషనర్ ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉంటూ డయేరియా రహిత జిల్లాను ఉంచాలని తెలిపిన డిఎంహెచ్వో, కమిషనర్.

## విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు

# ప్రణాళికబద్ధంగా కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకై చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ నిర్మాతలను తయారుచేసే బాధ్యతను విద్యాశాఖ స్వీకరిస్తున్నదని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేది విద్యాశాఖ అని ఆయన అన్నారు. ఒక పిల్లవాడి జీవితాన్ని మార్చే అవకాశాన్ని ఎన్నడూ జారవిడవవద్దని ఆయన అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను 80 శాతం పైన హాజరు వాళ్లను, 50 నుండి 80 శాతం మధ్య హాజరు, 50 శాతం లోపల హాజరు విద్యార్థులను మూడు విభాగాలుగా గుర్తించి, 50 నుండి 80 శాతం మధ్య హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు హాజరయ్యేలా, సమయానికి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజూ ఉపాధ్యాయుల హాజరు నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలు తమను గమనిస్తున్నారనే భావన మనలో ఉండాలన్నారు. బోధనపై దృష్టి పెట్టాలని, టిఎల్ఎం ల రూపకల్పన చేయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్ పై, అంశంపై బెస్ట్ టిఎల్ఎం లను రూపొందించి పాఠశాలలకు అందజేయాలన్నారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. పిటిఎం లు బాధ్యతగా నిర్వహించాలన్నారు. పిటిఎం లకు తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులతో వారి పిల్లల చదువుపై చర్చించాలన్నారు. డెమో తరగతులు నిర్వహించి, తల్లిదండ్రులకు చూపాలన్నారు. ఫిజికల్ డైరీ సాధ్యమైతే నిర్వహించాలని, వాట్సాప్ డైరీ అయినా చేపట్టాలని ఆయన అన్నారు. తరగతులు, పాఠశాల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు. పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, పిల్లలు చక్కగా ఎదిగి ప్రయోజకులైతే, ఆయా పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ కె. భూలక్ష్మి, డిసిఇబి కార్యదర్శి జి. నారాయణ, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధ్రీశ్వరికి శాలువా కప్పి సన్మానిస్తున్న నిమ్మరాజు చలపతిరావు

### - పాత్రికేయులకు రైల్వే పాసులు పునరుద్ధరించండి

### - ఎంపీ పురంధ్రీశ్వరికి నిమ్మరాజు వినతి



**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు :** కరోనా కష్టకాలంలో రద్దయిన పాత్రికేయుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రంలో మీవంతుగా కృషి చేయాలని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలిగా లోక్సభలో ప్రమాణ స్వీకారం అనంతరం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన మాజీ కేంద్ర మంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరిని శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సరైన ఆదాయ వనరులు లేక రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికలనేకం కొట్టుమిట్టాడుతున్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కోసం ముఖ్యమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు జారీ చేసేలా చూడాలని ఎంపీ పురంధ్రీశ్వరిని నిమ్మరాజు కోరారు.

# కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తులు స్వీకారం

**మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు :** పిఎమ్ శ్రీ కేంద్రీయ విద్యాలయ లో కాంట్రాక్టు టీచర్ల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీ మహ్మద్ ఆశీఫ్ హుస్సేన్ గురువారం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి పీజీటీ లు హిందీ, కెమిస్ట్రీ లకు టీజీటీ లు ఇంగ్లీష్, లెక్కలు, సంస్కృతం సబ్జెక్టు లను భోదించుటకు అర్హత, అనుభవం గల వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అర్హులైన వారు ఈ నెల 8వ తేదీన ఇంటర్వ్యూ కి హాజరు అయ్యి వారి రిజిస్ట్రేషన్ ఉదయం 8:00 గంటల నుంచి 9 గంటల వరకూ జరుగుతుందాన్నారు. ఆసక్తి గల వారు వారి విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఇంటర్వ్యూ కు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు విద్యాలయం వెబ్ సైట్ ను సంప్రదించాలని ఆయన కోరారు.








# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమష్టిగా సాధిద్దాం

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలో నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో సాధిద్దామని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. నీతి అయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా మరియు ఆస్పిరేషన్ మండలం ఆకాంక్షిత బ్లాగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ముందుగా గుండాల గ్రామ కూడలి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మరియు అధికారులతో మన జిల్లాను ఆకాంక్షిత జిల్లా నుండి స్ఫూర్తి దాయక జిల్లాగా మార్చడానికి నా వంతు సహాయం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఐదు రకాల మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లల యొక్క బరువు కచ్చితంగా నమోదు చేయాలని,ఏస్ ఏ ఎం /ఎం ఎ ఎం పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఆశ మరియు ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని మొదటి త్రైమాసికంలోపు ఆరోగ్య కేంద్రంలో నమోదు చేపించాలని, మరియు పిల్లలకు అన్ని రకాల టీకాలు సరైన సమయంలో వేయించడం పై ప్రత్యేక శ్ర ద్ధ చూపించాలని అధికారులకు సూచించారు. సంఘ మహిళలు కుట్టు మిషన్ మోటారు అమర్చి స్కూల్ యూనిఫాంలో తయారు చేయడం వలన తక్కువ శ్రమతో ఎక్కువ పనిచేయవచ్చు అని సూచించారు. పిల్లలకు పుస్తకంలోని పాఠాలను, మన నిత్య జీవితంలో జరుగుతున్న అంశాలతో పోలుస్తూ బోధన చేయడం ద్వారా పిల్లలకు మరింత అవగాహన కలిగి వారు సులభతరంగా పాఠాలు నేర్చుకునేందుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ సూచించారు. సంపూర్ణత అభియాన్ లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యక ర్తలు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి లో ప్రభుత్వ పాఠశాలలో పోషకాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల పై ప్రభావం అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ న్యూట్రిషన్, విద్య, వ్యవసాయం మొదలైన శాఖలు వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనంతరం జగ్గు తండాలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందుతున్న సౌకర్యాలు మరియు పోషక ఆహార పంపిణీ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో నీటి నిల్వకు ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కాంచనపల్లి క్రీడా పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం మరియు కావలసిన మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సిపిఓ శ్రీనివాసరావు, మహిళ శిశు సంక్షేమ అధికారి విజేత, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఆస్పిరేషనల్ బ్లాగ్ ఫెల్లో నవనీత్ మరియు అంగన్వాడీ టీచర్లు,కార్యకర్తలు, వైద్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## కుల పెద్దల తీర్పుకి ఓ కుటుంబం

# కుల బహిష్కరణ

- కులం పేరుతో కళ్ళ ముందు పుట్టి పెరిగిన వాడు ఈరోజు కానివాడు అవుతున్నాడు
- పంచాయతీలలో డిపాజిట్ల పేరుతో కుల పెద్దల తీర్మానాలు
- కులం వెలువేత లేదంటే జరిమానా పేరుతో అభిమానం
- పక్కనోడు మాట్లాడితే 5000 రూపాయల చరిమానా 5 చెప్పు దెబ్బలు శిక్ష




**స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు :** ఈ కంప్యూటర్ యుగంలో కూడా కులాలు మతాలు అంటూ పలు అరాచకాలు జరుగుతునే ఉన్నాయి. కులం పేరుతో దూషణలు..గ్రామ వ బహిష్కరణ కొనసాగుతునే ఉన్నాయి. ఈక్రమంలో తెలంగాణలోని జనగామ జిల్లాలో ఓ కుటుంబాన్ని గ్రామ పెద్దలు వెలివేశారు. జనగామ జిల్లాలోని విశ్వనాధపురం గ్రామంలో ఓ భూ పంచాయితీ బాట వివాదంలో ఓ కుటుంబాన్ని కుల పెద్దలు గ్రామం నుంచి బహిష్కరించారు. దీంతో బాధిత కుటుంబం పోలీసులకు ఆశ్రయించారు. ఓ వివాదంలో కుల పెద్దలు తమ కుటుంబాన్ని కులం నుంచి బహిష్కరించారని..మాకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. పూర్తి వివరాలు కి వెళితే జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మండలానికి నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న విశ్వనాధపురం అనే గ్రామం లో ఓ కులానికి సంబంధించిన కుల పెద్దలు అదే కులానికి సంబంధించిన వ్యక్తిని కుల బహిష్కరణ చేయడమే కాక జరిమానాగా 35 వేల రూపాయలు వేయడం విడ్డూరం.



బాధితుడు గుర్రం కుమార్ (42) వెంకటాద్రి

నా పొలం దున్నటానికి వస్తున్న ట్రాక్టర్ కు అడ్డుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీ రోడ్డుకు ముండ్ల కంచవేసి నన్ను నా పొలంలోనికి పోకుండా కుల పెద్దలు అడ్డుకున్నారు అందుకు నేను పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఎవరెవరైతే నాపై దాడికి వచ్చి నా పొలంలోనికి పోకుండా అడ్డుకున్నారో ఆ వ్యక్తులందరి పైన 7-01 2024 నాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు జరిగింది అనంతరం గ్రామ పెద్దలు సర్పంచ్ వారి మాటకు కట్టుబడి ఇదే విషయమై పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుందామని బయటికి వెళ్లిన తర్వాత మాట్లాడుకుని తప్పులు ఒప్పులు తీర్మానించుకున్న తర్వాత పోలీస్ స్టేషన్లో పెట్టిన కేసు విషయంలో రాజి పడ్డాము కానీ ఇలా జరిగిన కొన్ని రోజుల తర్వాత మా కులంలో మా పెద్దమ్మ వరసన ఉన్న అమ్మ చనిపోతే కులముగా పాలివారంగా వాళ్ళింటికి మా తండ్రి తల్లి నేను వెళ్లగానే అక్కడున్న కులస్తులు మహిళలు కొంతమంది కుల పెద్దలు పురుషులు కలిసి నన్ను అక్కడి నుండి బయటికి తోసివేసి అవమానించారు ఇలా రెండు మూడు సందర్భాల్లో ఈ అవమానాలు ఎదుర్కొన్నాను ఎవరిని ఏం అనలేదు కానీ ఎందుకు ఇలా మమ్మలను అవమాన పరుస్తున్నారని నిలదీసినందుకు కులంలో మాట్లాడాలి అనే కుల పెద్దలు అని డిపాజిట్లు పెట్టించి మా కుల పెద్దలపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి మమ్మల్ని అవమానపరిచి ఖర్చుల పాలు చేశావు కాబట్టి నిన్ను కులము నుండి వెలివేస్తున్నామని మా అందరికీ పోలీస్ స్టేషన్లో ఖర్చులు అయినందువల్ల వాటిని కట్టాలని బలవంతం చేసి కులంలోని అందరూ కుల పెద్దలు డిపాజిట్ కింద పెట్టిన 10000 జప్తి చేశారు అదే కాకుండా దానికి అదనంగా 30000 రూపాయలు జరిమానా కులానికి కట్టాలని ఇలా కట్టడి చేస్తున్నామని చెప్పారు 10000 రూపాయలు జప్తు చేసి ఇంకా 20 వేల రూపాయలు కట్టాలని నన్ను వేధిస్తున్నారు. 25000 కట్టడానికి మా కుల పెద్దలు ఒక జరిమానా పత్రం రాయించారు. ఒక వేళ జరిమానా కట్టని యెడల మాతో కులంలో ఎవరైనా మాట్లాడితే వారికి ఐదు వేల రూపాయిల జరిమానా ఐదు చెప్పు దెబ్బలు గా తీర్మానము చేశారు పత్రంలో రాయించిన ప్రకారం 5వ తారీఖు కట్టవలసిన వాయిదా రోజు కట్టడానికి వచ్చి అందరూ కుల పెద్దలతో మాట్లాడుతున్న సందర్భంలో నాకెందుకు ఈ దండగ వేశారు పదివేల రూపాయలు ఎందుకు జప్తు చేసి ఇంకా జరిమానా కట్టమని నన్ను వేధిస్తున్నారని నిలదీస్తే అందరూ నా మాట వినకుండా ఖచ్చితంగా జరిమానా కట్టాలని వాదించారు కట్టవలసిన 25000 కడతాను నాకు జప్తి చేసిన పదివేలకు సంబంధించిన కాగితము నాకు ఒకసారి ఇవ్వండి నేను చదువుకుంటాను అని వారిని అడిగినందువల్ల నామీద అందరు మూకుమ్మడిగా లేచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్న సందర్భంలో నేను వీరితో వేగలేక మీడియా పత్రికా విలేకరులను సంప్రదించాను అప్పుడు ఆ మీడియా ప్రతినిధులతో ఎక్కడ లేని విధంగా ఏ ఊర్లో జరగని విధంగా నా కులం వారే నన్ను వెలివేసి పదివేల రూపాయలు జప్తు చేసి జరిమానా రూపంలో ఇంకా 25 వేల రూపాయలు కట్టమని నన్ను వేధిస్తున్నారు నాకు న్యాయం జరగడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆ కుల పెద్దలపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు నాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

### రాష్ట్ర విద్యావ్యవస్థలో

## ఒకే సిలబస్ అమలు చేయాలి



**మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు :** యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న అన్ని మేనేజ్ మెంట్ల పాఠశాలలో ఒకే సిలబస్ అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష%డ%ప్రధానకార్యదర్శులు యస్.ప్రసాద్,గురుస్వామి ఆధ్వర్యంలో చిలకలడోన,కలుదేవకుంటమంత్రాలయం,చెట్నిహాళ్ళి, తుంగభద్ర, రాంపురం,ఖగ్గల్ గ్రామాల్లో ని వివిధపాఠశాలల ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు చేయించ్చడమైనది. ఈసందర్భంగా మంత్రాలయంఉన్నతపాఠశాల ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలతో బాటు ప్రైవేట్ పాఠశాలల్లో కూడ గతంలో ఒకే సిలబస్ అమలు అయ్యేది కేంద్ర విద్యాసంస్థలు మరియు కొద్దిపాటి ప్రవేట్ పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్ లు బోధించేవారు. అయితే గత ప్రభుత్వం రాష్ట్ర మంతటా సిబిఎస్ఇ సిలబస్ అమలు చేస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించింది కాని1046 ఉన్నతపాఠశాలల్లో మాత్రమే సిబిఎస్ఇ సిలబస్ ప్రారంభించగలిగారు.

### మున్సిపాలిటీ20వ వార్డు టిడిపి పార్టీమున్నా కుమార్తె

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నేడు అనగా 5.వ తేదీన ఆత్మకూరు పట్టణంలోని యం.యం గార్డెన్ నందు జరిగిన ఆత్మకూరు మున్సిపాలిటీ 20వ వార్డు టిడిపి అధ్యక్షుడు కోయ హొటల్ మున్నా కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి. ఈ వివాహ కార్యక్రమానికి టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు టిడిపి అభిమానులు ఈ నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



**కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు :** విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మంత్రి టి.జి భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్‌పోర్టుకు విమానసౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో ఫ్లైట్ ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ చెప్పారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, ఏడాదిలోపు రాత్రి సమయాల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయిస్తానని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు పారిశ్రామికవేత్తలు రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు టి.జి భరత్ తెలిపారు.

## బ్రతుకుకు అద్దం పట్టే కావ్యం శ్రీమద్రామాయణం






**నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు :** డాక్టర్ మల్లు వేంక టరెడ్డి, తితిదే. మానవు నిగా జన్మించిన ప్రతి వ్యక్తి ఎలా నడుచుకోవాలో తెలుసుకుని, బ్రతుకుకు ఒక పరమార్థాన్ని చేకూర్చేది శ్రీమద్రామాయణమని మానవుడు ఆదర్శ జీవిగా ఎలా తయారు కావాలో రామాయణం నుండి నేర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోస్పాడులోని శ్రీ సోమనందీశ్వర స్వాగతం దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస రాష్ట్ర సంయోజక్ వడ్ల తిరుపతయ్య, శ్రీసోమ నందీశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీకంఠ నందీశ్వర శర్మ, పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273 తెలుగు దిన పత్రిక
శనివారం 6 -07- 2024


# సినిమా న్యూస్



# కించపరిచిన వైద్యులకు సమంత రివర్స్ పంచ్!



ప్రమాదకర వైద్య విధానాలను సమర్థిస్తున్నారని వైద్యులు విమర్శించిన నేపథ్యంలో అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభు వివరణ ఇచ్చారు. తనను జైలుకు పంపాలని వ్యాఖ్యానించిన వైద్యునికి తనదైన శైలిలో సుదీర్ఘమైన కౌంటర్ ఇచ్చారు సామ్. వైరల్ వ్యాధులను నిర్వహించడానికి నెబ్యులైజర్ ద్వారా హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉపయోగించమని సమంత సోషల్ మీడియాల్లో అభిమానులకు సూచించింది. ఈ చికిత్స విధానానికి సంబంధించిన స్వీయానుభవాన్ని ఫోటో రూపంలో పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్ చాలామంది డాక్టర్ల దృష్టిని ఆకర్షించింది. డాక్టర్ సిరియాక్ అబ్బీ ఫిలిప్స్ సహా చాలా మంది డాక్టర్లు దీనిపై స్పందించారు. ఈ పద్ధతి హానికరమైన పరిణామాలకు దారి తీస్తుందని అన్నారు. సమంత సూచనను వైద్యులు సరికాదని వ్యాఖ్యానించారు. ఆరోగ్యం - సైన్స్ గురించి తెలియని నటి అని కామెంట్ చేసారు. అయితే ఇప్పుడు సమంత వైద్యులకు తనదైన శైలిలో రివర్స్ కౌంటర్ ఇచ్చారు. సామ్ పూర్తి ప్రకటన సారాంశం ఇలా ఉంది. %--%గత రెండు సంవత్సరాలుగా నేను అనేక రకాల మందులను తీసుకోవలసి వచ్చింది. వైద్యులు సూచించిన ప్రతిదాన్ని నేను ప్రయత్నించాను. గొప్ప అర్హత కలిగిన వైద్య నిపుణులు సలహా ఇచ్చిన ప్రకారం.. వీటిలో చాలా చికిత్సలు ఖరీదైనవి కూడా. నేను దానిని భరించగలిగాను. కానీ ఇవి చాలా మంది సామాన్యులు భరించలేనివిగా ఉన్నాయి. వారందరి గురించి ఆలోచిస్తే నేను ఎంత అదృష్టవంతురాలిని అనే దాని గురించి నేను ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటాను. చాలా కాలంగా సంప్రదాయ వైద్య చికిత్సలు నా ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడం లేదు. ఖరీదైన వైద్యానికి నాకు మాత్రమే మంచి అవకాశం ఉంది. కానీ పని చేయడం లేదు. వారి వైద్యం ఇతరులకు బాగా పని చేస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఈ రెండు కారకాలు నన్ను ప్రత్యామ్నాయ చికిత్సల గురించి ఆలోచించడానికి దారితీశాయి. ట్రయల్ అండ్ ఎర్రర్ తర్వాత, నాకు అద్భుతంగా పని చేసే చికిత్సలను నేను కనుగొన్నాను. నేను సంప్రదాయ ఆరోగ్య సంరక్షణ కోసం వెచ్చిస్తున్న దానిలో కొంత భాగాన్ని దీని కోసం ఖర్చు చేస్తే చాలు.. నేను చెప్పినదే నిజం అని ఒకే చికిత్సను గట్టిగా సమర్థించేంత అమాయకురాలిని కాదు. గత రెండేళ్ళలో నేను ఎదుర్కొన్న, నేర్చుకున్న అన్నింటి కారణంగా నేను కేవలం మంచి ఉద్దేశ్యంతో సూచించాను. ముఖ్యంగా ఆ చికిత్సలు ఆర్థికంగా చితికిపోయేలా చేస్తాయి. చాలామంది వాటిని భరించలేకపోవచ్చు.

# బాపు బొమ్మ మిస్సింగ్..!



బాపు తెరకెక్కించిన 'రాధాగోపాలం'లో శ్రీకాంత్ సరసన నటించింది స్నేహ. నాయుడు మామ మెచ్చే ఎంకిలా అందంగా కనిపించే స్నేహ.. రాధ పాత్రలో అద్భుతమైన అభినయంతో ఆకట్టుకుంది. తెలుగు నాట బాపు బొమ్మ అని పిలిపించుకున్న మేటి నటిగా హృదయాల్ని గెలుచుకుంది. స్నేహ సహజసిద్ధమైన అందంతో ఆకట్టుకున్నా.. బోల్డ్ గా గ్లామర్ ఒలకబోసినా, తనదైన ట్రెడిషనల్ లుక్ తో మైమరిపించినా ఈ బ్యూటీ ప్రత్యేకతే వేరు అంటూ కితాబిచ్చారు. అల్లు అర్జున్ బ్లాక్ బస్టర్ మూవీ %-%సన్నాఫ్ సత్యమూర్తి%-%లో ఉపేంద్రకు జోడీగా నటించింది. పలు తెలుగు చిత్రాల్లో యువహీరోల సరసనా అద్భుత నటనతో మెప్పించింది. తన నవ్వు చూశాక 'స్మైల్ క్వీన్'గా పట్టాభిషేకం చేసారు అభిమానులు. స్నేహ వ్యక్తిగత విషయాలను ప్రస్థావిస్తే.. 12 అక్టోబర్ 1981న సుహాసిని రాజారామ్ నాయుడుగా జన్మించింది. మహారాష్ట్ర-ముంబైలోని ఒక తెలుగు కుటుంబంలో దుబాయ్‌లో పెరిగారు. తమిళ చిత్రం %-%అచ్చముందు%-%లో తొలిసారిగా నటుడు ప్రసన్నతో స్నేహ జతకట్టింది. 2009 లో ఆ సినిమా విడుదలైంది. అప్పటి నుండి వారి సంబంధంపై మీడియాలో అనేక కథనాలు వచ్చాయి. ప్రసన్న తన అన్ని మోడలింగ్ షోలలో కనిపించింది. సినిమా ప్రివ్యూలలో ఇద్దరూ కలిసి కనిపించారు. ఇద్దరూ దీనిని పుకారుగా కొట్టిపారేసినప్పటికీ తరువాత 9 నవంబర్ 2011న ప్రసన్న, అవును... స్నేహ .. నేను మా తల్లిదండ్రుల ఆశీర్వాదంతో త్వరలో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాము అని ప్రకటించారు. వారు 11 మే 2012న చెన్నైలో వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు.. ఒక కుమార్తె . ఒక కుమారుడు ఉన్నారు. వారు చెన్నైలో నివసిస్తున్నారు. స్నేహ ఎంచుకున్న పాత్రల వల్ల తన కెరీర్‌లో ఒక నిర్దిష్ట సమయంలో సినిమా అవకాశాలు తగ్గాయి. అయినప్పటికీ తన ప్రతిభ అంకితభావాన్ని దృష్టిలో ఉంచుకుని తన కోసమే రూపొందిన పాత్రలు వెతుక్కుంటూ వచ్చాయి. ప్రస్తుతం విజయ్ నటిస్తున్న ది గోట్ చిత్రంలో నటిస్తోంది. బుల్లితెరపై స్నేహ డాన్స్ జోడి డ్యాన్స్ రీలోడెడ్ 2కి, కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్.. నటి సంగీతతో కలిసి న్యాయనిర్ణేతగా ఉన్నారు. షోలో అందమైన నవ్వుతో కవ్విస్తూ టీఆర్పీలో స్పీడ్ పెంచుతోంది స్నేహ. అభిమానులకు అందించే ఆనందాన్ని ప్రదర్శిస్తుంది. ఈ రియాలిటీ షో నుంచి స్నేహ ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారింది. అదే నవ్వు.. ఎప్పటికీ చెరగని బాపు బొమ్మకు మాత్రమే సొంతం.

# అందాల రకుల్ కవ్వింపులు



కేరింత సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుని తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా నిలిచిన విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఒకానొక సమయంలో చేతిలో అర డజను సినిమాలు చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ మరియు కోలీవుడ్ లో కూడా బిజీ బిజీగా సినిమాలు చేసిన ఈ అమ్మడికి ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో వరుసగా ఫోటో షూట్స్ తో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా రెడ్ డ్రెస్ లో కవ్వించే చూపులతో భలే ఉందే అంటూ నెటిజన్స్ ని కవ్వించింది. అందాల రకుల్ కవ్వింపుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అయినా కూడా ఈ అమ్మడికి దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత చేసినా కూడా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కు ఆఫర్లు దక్కడం లేదు అనేది కొందరి అభిప్రాయం. రకుల్ ప్రీత్ సింగ్ తాజా ఫోటో షూట్ తో కవ్విస్తున్న తీరుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇదే స్థాయిలో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు హీరోయిన్ గా మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 లో రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్రలో కనిపించబోతుంది.

# నటసింహం వ్యక్తిత్వాన్ని పోలిన లేడీ నటి!



నటసింహ బాలకృష్ణ సినిమాల్లో అతని పాత్ర ఏ రేంజ్ లో హైలైట్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. ధర్మం-అధర్మం మధ్య బాలయ్య చేసే పోరాటాన్ని ఓ రేంజ్ లో హైలైట్ చేయడం అన్నది బోయపాటికే చెల్లింది. బాలయ్య ని అతి దగ్గరగా చూసి దర్శకుడు కావడంతో అతని వ్యక్తిత్వాన్ని ఆధారంగా చేసుకుని బాయల్య లో సెకెండ్ యాంగిల్ ని ప్రేక్షకులకు పరిచయం చేసిన ఘనత ఆయనది. అంతకు ముందు సీమ బ్యాక్ డ్రాప్ లో చేసిన కొన్ని చిత్రాల్లోనూ బాలయ్య లో లక్షణాల్ని పాక్షికంగా టచ్ చేసిన దర్శకులెంతో మంది. ముఖ్యంగా బాలయ్య పాత్ర మహిళ పట్ల ఎలా ఉంటుందన్నది? బోయపాటి సింహ, లెజెండ్ లాంటి చిత్రాల్లో ఎంతో గొప్పగా చూపించారు. తాజాగా బాలయ్య వ్యక్తిత్వానికి దగ్గరగా నా పాత్ర ఉంటుందంటూ వర్ధమాన నటి మాల్వీ మల్హోత్రా ముందుకొచ్చింది. రాజ్ తరుణ్ హీరోగా నటిస్తోన్న 'తిరగబడర సామీ' చిత్రంతో అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అవుతుంది. త్వరలో ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా తన పాత్ర గురించి చెబుతూ బాలయ్య అంశాన్ని టచ్ చేసింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com